రాగం: ధర్మవతి

తాళం: ఆది

రాముడు రాఘవుడు రవికులుడితడు

భూమిజకు బతియైన పురుషనిధానము

1. అరయ బుత్రకామేష్టియందు బరమాన్నమున

పరగ జనించిన పరబ్రహ్మము

సురల రక్షింపగ నసురుల శిక్షింపగ

తిరమై యుదయించినదివ్యతేజము

2. వేదవేదాంతములందు విజ్ఞానశాస్త్రములందు

పాదుకొన బలికేటి పరమార్థము

పోదితో శ్రీవేంకటాద్రి బొంచి విజనగరాన

ఆదికి అనాదియైన అర్చావతారము